### తాత మృతితో మనస్తాపం..

## యువకుడు ఆత్మహత్య



బొంరాస్‌పేట, ఫిబ్రవరి 7: మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన బొంరాస్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామం లో బుధవారం జరిగింది. ఎస్సై అబ్దుల్ రవూఫ్ కథనం ప్రకారం గ్రామానికి చెందిన చింతకింది బసయ్య గత నెల 9వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ఆరోజు నుంచి బసయ్య మనుమడు ప్రభాకర్(22) తాత మరణంపై చింతించేవాడు. తాత మరణంతో మనస్తాపం చెందిన ప్రభాకర్ బుధవారం ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తల్లి వెంకటమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు



బోరును పరిశీలిస్తున్న పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి

కులకచర్ల, ఫిబ్రవరి 7 : కులకచర్ల గ్రామ పంచాయతీలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం కులకచర్లలోపి కిందిగేరిలో బోరుకు మరమ్మతులు చేపట్టాలని మాజీ పంచాయతీ వార్డు సభ్యుడు వెంకటేశ్ కోరడంతో వెంటనే అక్కడి వెళ్లి బోరును పరిశీలించారు.

ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీటి బోరుకు మరమ్మతులు చేయించి వినియోగంలోకి వచ్చేలా చూస్తామన్నారు. గ్రామ ప్రత్యేక అధికారి మురళీధర్ ఆధ్వర్యంలో గ్రామంలో అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు

## స్టడీమెటీరియల్ అందజేత

కులకచర్ల, ఫిబ్రవరి 7 : మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు కాం గ్రెస్ పార్టీ బ్లాక్–2 అధ్యక్షుడు కర్రెభరత్‌కుమార్ బుధవారం ఉచితంగా స్టడీమెటీరియల్‌ను అందజేశారు. కార్యక్రమంలో పాఠ శాల ఎస్‌వో దేవి నాయకులు వెంకటయ్య, నర్సింహులు, ఎల్లయ్య, బాబు, లాలు, కృష్ణ, వెంకట్, రాములు, యాదయ్య, వెంకట్, అధ్యాపకులు పాల్గొన్నారు. అదే విధంగా మండల కేంద్రంలోని ప్యాటగడ్డ హనుమాన్ ఆలయ నిర్మాణానికి రూ.లక్ష రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### రుణాలు

## సద్వినియోగం చేసుకోవాలి

బండ్లగూడ, ఫిబ్రవరి 7 : ప్రభుత్వాలు అం దించే రుణాలను వ్యాపారులందరూ సద్వినియోగం చేసుకోవాలని రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ యూసీడీ అధికారి రాధారాణి పేర్కొన్నారు. ఆమె రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని విధి వ్యాపారులకు ప్రభు త్వం తరపున సుమారుగా 50 మం దికి వివిధ బ్యాం కుల ద్వారా రూ.10వేల నుంచి రూ.50వేల వరకు రుణాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్వయం ఉపాధితో జీవనం సాగించే వారికి ఇలాంటి రుణాలు ఎంతో సహాయ పడుతాయన్నారు. రుణాలు కావాల్సిన వారు తమను సంప్రదిస్తే అందుకు కావాల్సిన పత్రాల గురించి వివరించడంతో పాటు రుణాల మంజూరుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE, R.R. DISTRICT, AT : L.B. NAGAR**

**O.S. No. 9 OF 2024**

Between:
Gullapalli Guru Jyothi & 2 others. ....Plaintiffs
AND
M/s. HDFC Bank, Begumpet Branch & others. ...Defendants
To,
All Concerned. ...Defendant No.2

Please take notice that the above named Plaintiffs have filed the above suit for Declaration to Declare them as legal heirs of Late. Gullapalli Venkata Surya Kumar, who died on 16-03-2023. The said suit was stands posted on 26-02-2024 at 10-30 A.M before the said Hon'ble Court. If anybody are having any objection/s to declare the Plaintiffs as Legal Heirs of Late.Gullapalli Venkata Surya Kumar they may appear before the said Hon'ble Court on 26-02-2024 at 10-30 AM, otherwise the matter will be heard and decided on merits.

(BY ORDER OF THE HON'BLE COURT)

**M/s. LOHIT SANNAPANENI PRIYANKA ARTHIMALLA,**
Advocates
Flat No. 203, 2nd Floor, Sherson's Residency, Red Hills, Hyderabad. 8331896496.
Counsel for Plaintiffs

# మెరుగైన సేవలు అందించాలి

- పంచాయతీల్లో పారిశుద్ధ్య వారోత్సవాలు ప్రారంభం
- పాల్గొన్న పలువురు ప్రత్యేక అధికారులు



దోమ : గ్రామ సభలో అధికారులకు సూచనలు చేస్తున్న నోడల్ ఆఫీసర్ కోటాజీ



వికారాబాద్: గ్రామ సభలో మాట్లాడుతున్న ఎంపీడీవో సత్తయ్య

దోమ, ఫిబ్రవరి 7: గ్రామాల్లో నిర్వహించే గ్రామ సభల ద్వారా సమస్యలను గుర్తించి ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలని ట్రైబల్ వెల్ఫేర్ జిల్లా అధికారి, మండల నోడల్ అధికారి కోటాజీ తెలిపారు. దోమ పంచాయతీ కార్యాలయంలో గ్రామస్తులు, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, పలు శాఖల అధికారులతో బుధవారం ఆయన గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలను తెలుసుకొని వాటికి పరిష్కార మార్గాలను సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా మెరుగైన సేవలు అందించేందుకు ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, ఉపాధి హామీ, ఐకేసీ సిబ్బంది ఏడు రోజులు పాటు కృషి చేయాలన్నారు. అనంతరం ఆయన దోమ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి పదో తరగతి విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకొన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ అనిత, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు జ్యోతి, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటయ్య, గ్రంథాలయ శాఖ డైరెక్టర్ యాదయ్యగౌడ్, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, ఐకేపీ సిబ్బంది, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వార్డు సభ్యులు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

**వికారాబాద్ :** మండల పరిధిలోని 21 పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలనలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా మదన్‌పల్లి, పులుమద్ది, ఎర్రవల్లి, మైలార్‌దేవరంపల్లి, పులుసుమామిడి, అత్తెల్లి, రాళ్లచిట్టంపల్లి, పీలారం, గొట్టిముక్కల, నారాయణపూర్ తదితర గ్రామాల్లో బుధవారం ప్రత్యేకాధికారులు గ్రామ సభలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మురుగు తొలగింపు, తాగునీటి సరఫరా, నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు తదితర వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ఈ సందర్భంగా పలువురు ప్రత్యేకాధికారులు మాట్లాడుతూ.. ఈ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం ఈ నెల 7 నుంచి 14 వరకు వారం రోజుల పాటు గ్రామాల్లో నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో సుభాషిణి, ఎంపీడీవో సత్తయ్య, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఏవో జ్యోతి, మిషన్ భగీరథ ఏఈ అనంతరెడ్డి, ఇరిగేషన్ ఏఈ వరప్రసాద్ పాల్గొన్నారు.

**కొడంగల్ :** పరిసర ప్రాంతాల పరిశుభ్రతే ముఖ్యమని, అప్పుడు రోగాలు దరి చేరవని తహసీల్దార్ విజయ్‌కుమార్ తెలిపారు.



తాండూరు రూరల్: అంతారం గ్రామంలో మురుగు కాలువను పరిశీలిస్తున్న అధికారులు

బుధవారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా మండలంలోని సంగాయిపల్లిలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. అలాగే నర్సరీని పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కారర్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

**బొంరాస్‌పేట :** ఇంటి పరిసరాలను, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో శ్రీదేవి అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేక పారిశుధ్యవారోత్సవాలు బుధవారం మండలంలో ప్రారంభమయ్యాయి. ప్రత్యేకాధికారులు గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించి ప్రత్యేకా ధికారుల పాలన గురించి, పరిశుభ్రత గురించి ప్రజలకు వివరించారు. ఎంపీడీవో శ్రీదేవి ఎన్నెమీదితండా, తుంకిమెట్ల గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల్లో పాల్గొని మాట్లాడారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, ఇంటి పరిసరాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు. హరితహారంలో నాటిన మొక్కలను కాపాడుకోవాలని సూచించారు. వారం రోజులపాటు నిర్వహించే పారిశుధ్యవారోత్సవాల్లో మహిళలు, యువత పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఎంపీవో మహేష్‌కుమార్, ఇతర ప్రత్యేకాధికారులు గ్రామ సభల్లో పాల్గొన్నారు.



కొడంగల్ నీటితొట్టిని పరిశీలిస్తున్న తహసీల్దార్

**తాండూరు రూరల్:** వీధులను శుభ్రంగా ఉంచుకోవాలని తాండూరు మండలం, అంతారం గ్రామ ప్రత్యేకాధికారి విజయేందర్ అన్నారు. బుధవారం పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా అంతారం గ్రామాన్ని సందర్శించి, గ్రామ స్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురుగు కాలువలను ఎప్పటి కప్పుడూ శుభ్రంగా పెట్టుకోవాలని తెలిపారు. ప్రజలందరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇస్మాయిల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రకాశ్ ఉన్నారు.

**కులకచర్ల :** గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతకు చర్యలు తీసుకోవాలని కులకచర్ల తహసీల్దార్ మురళీధర్ అన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్యం కార్యక్రమంలో భాగంగా బుధవారం కులకచర్ల, లాల్‌సింగ్ తండా, రాంపూర్ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 7 నుంచి 15 వరకు నిర్వహించే కార్యక్రమంలో చేపట్టే పనులపై పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. కులకచర్లలో నిర్వహించిన కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, రాంపూర్ పంచాయతీ కార్యదర్శి శేఖర్‌రెడ్డి, తిర్మలాపూర్ ఎంపీటీసీ రాంలాల్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, కార్మికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**పూడూరు:** గ్రామంలోని ప్రతి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రత్యేకాధికారి తులసీరాం పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యక్రమంలో భాగంగా వారం రోజుల పాటు గ్రామాల్లో చేపట్టాల్సిన పనులను వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మల్లేశంగౌడ్, వితలయ్య, యువజన సంఘాల సభ్యులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



కొడంగల్: గ్రామ సభలో మాట్లాడుతున్న తహసీల్దార్ విజయ్‌కుమార్



బొంరాస్‌పేట: ఎన్నెమీదితండా గ్రామసభలో పాల్గొన్న ఎంపీడీవో, గ్రామస్తులు

## విద్యార్థులు కష్టపడి చదవాలి

కడ్తాల్, ఫిబ్రవరి 7: విద్యార్థులు కష్టపడి చదువాలని తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ నర్సింహా, మాజీ సర్పంచ్ లలితజ్యోతయ్య అన్నారు. బుధవారం తలకొండపల్లి మండల కేంద్రంలో రమాబాయి అంబేద్కర్ 128వ జయంతిని పురస్కరిం చుకొని, స్వేరో ఆధ్వర్యంలో విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్, ప్యాట్స్ అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనంలోనే తమ కిష్టమైన రంగాన్ని ఎంచుకొని రాణించాలన్నారు. కార్యక్రమంలో స్వేరో సర్కిల్ నిర్వాహకుడు సురేశ్, పీఏసీఎస్ డైరెక్టర్ శేఖర్, నాయకులు శ్రీనివాస్, గణేశ్, మల్లేశ్, కుమార్, నర్సింహ, శ్రీశైలం, వాసు, రమేశ్, జంగయ్య పాల్గొన్నారు.



విద్యార్థినిలకు పెన్నులు, పెన్సిల్ అందజేస్తున్న నాయకులు

## రమాబాయ్ అంబేద్కర్‌కు నివాళి



రమాబాయ్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

వికారాబాద్, ఫిబ్రవరి 7 : భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అవార్డు గ్రహీత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవిత సహచరిణి రమా బాయ్ అంబేద్కర్ జయంతిని బుధవారం వికారాబాద్ పట్టణంలోని ఎర్రోళ్ల ఆనంద్ ఏఎం మెమోరియల్ ట్రస్ట్ ఆధ్యర్యంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాయుర్ ససార్, గిరిజన సంఘం నాయకులు శ్రీను నాయక్, సీఐటీయూ నాయకులు మహిపాల్, కేవీపీఎస్ నాయ కులు మల్లేశం, శ్రీకాంత్, రవి, లక్ష్మయ్య, ప్రవీణ్, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి అమలుకు వివరాలు తెలియజేయండి



ధారూరులో పర్యటిస్తున్న డైరెక్టర్ ఆఫ్ ఫైనాన్స్ సుధా మాధురి, విద్యుత్ అధికారులు

ధారూరు, ఫిబ్రవరి 7: గ్రామ ప్రజలు గృహ జ్యోతి పథకం అమలు కోసం ఆధార్, రేషన్ కార్డు, ఫోన్ నంబరును విద్యుత్ సిబ్బందికి తెలియజేయాలని స్టేట్ డైరెక్టర్ ఆఫ్ ఫైనాన్స్ సుధా మాధురి తెలిపారు. బుధవారం ధారూరు మండల కేంద్రం లో గృహ జ్యోతి పథకం అమలు కోసం బిల్లిం గ్‌లో భాగంగా రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఫోన్ నంబర్లను విద్యుత్ సిబ్బంది సరిగా నమోదు చేస్తున్నారా అని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యుత్ సిబ్బంది మీ ఇంటి వద్దకు వచ్చినప్పుడు ఈ వివరాలు తెలియజేస్తేనే ఈ పథకం అమలు అవు తుందన్నారు. ఆమె వెంట వికారాబాద్ ఎస్ఈ జయరాజ్, ఎస్ఏవో శ్రీవాస్‌నాయక్, ఏవో శ్రీనాథ్ రెడ్డి, ఏడీఈ సత్యనారాయణ రెడ్డి, ఏఈ వేణుగోపాల్ రెడ్డి, ఏఏవో లక్ష్మయ్య ఉన్నారు.

## పచ్చదనాన్ని పెంపొందించడం అందరి బాధ్యత



మొక్కలు పెంచే కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల

వికారాబాద్, ఫిబ్రవరి7 : పచ్చదనాన్ని పెంపొందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుళ్లపల్లి మంజుల అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని శివారెడ్డిపేట చెరువు వద్ద మొక్కలు పెంచే నగరవాటిక కార్యక్రమాన్ని చైర్‌పర్సన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.6 లక్షల నిధులతో శివరెడ్డిపేట చెరువు దగ్గర మొక్కలు పెంచే నగరవాటిక కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీల పరిధిలో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం వికారాబాద్ మున్సి పాలిటీకి రూ.6 లక్షలు నిధులు మంజూరు చేసిందని తెలిపారు. నాటిన మొక్కలను ప్రతి ఒక్కరూ కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేశ్‌కుమార్, కౌన్సిలర్లు మాలే గాయత్రీలక్ష్మణ్, వేణుగోపాల్ రెడ్డి, జైదుపల్లి మురళి, కమిషనర్ జాకిర్ అహ్మద్, నాయకులు మాలే లక్ష్మణ్ గుప్తా, హసీబ్, దీపు, షరీఫ్, సందీప్, మధు, డీఈ ప్రశాంత్ పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు



రెవెన్యూ సిబ్బంది, ప్రజలతో మాట్లాడుతున్న సీఐ సంతోశ్‌కుమార్

తాండూరు, ఫిబ్రవరి 7: అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని తాండూరు పట్టణ సీఐ సంతోశ్‌కుమార్ హెచ్చరించారు. బుధవారం తాండూరు మండలం ఖాంజాపూర్‌ను సందర్శించిన సీఐ గ్రామ ప్రజలతో పాటు రెవెన్యూ సిబ్బందితో సమావేశమయ్యారు. గ్రామంలోని వాగు నుంచి నడుస్తున్న ఇసుక రవాణా గురించి ఆరా తీశారు. అనుమతులు లేకుండా ట్రాక్టర్లు నడిపిస్తే వెంటనే తమకు తెలపాలన్నారు. రెవెన్యూ అధికారులు ఇచ్చిన సమయంలో సూచించిన స్థలంకు మాత్రమే ఇసుక రవాణా చేయాలన్నారు. అందుకు విరుద్ధంగా ఇసుక రవాణా చేస్తే వాహనాలు సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామన్నారు.

## ఘనంగా స్వయంపాలన దినోత్సవం



బొంరాస్‌పేట, ఫిబ్రవరి 7 : మండలంలోని మెట్లకుంట ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులు స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఉపాధ్యాయుల మెప్పు పొందారు. వీరిని హెచ్ఎం వీరయ్య, ఉపాధ్యాయులు భరత్‌కిషోర్, విజయ అభినందించారు.

## 16న ఆశ వర్కర్ల సమ్మెను జయప్రదం చేయాలి



వాల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఆశవర్కర్లు, సీఐటీయూ నాయకులు

దోమ, ఫిబ్రవరి 7 : ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కకరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట ఆశ వర్కర్లతో కలిసి సమ్మెకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆశ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశలు మాధవి, రమాదేవి, బుడ్డమ్మ, అతియా, యశోద, సత్యమ్మ, లక్ష్మి, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దేముల్ ఎస్సైగా గిరి బాధ్యతలు..



పెద్దేముల్, ఫిబ్రవరి 7 : పెద్దేముల్ నూతన ఎస్సైగా గిరి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు. అక్రమ దందాలు చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు.

## చన్గోముల్ ఎస్సైగా మధుసూదన్‌రెడ్డి...



పూడూరు, ఫిబ్రవరి 7 : మండల పరిధిలోని చన్గోముల్ ఎస్సైగా మధుసూదన్‌రెడ్డి బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతి భద్రతలకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

### గ్రామాభివృద్ధికి

## చర్యలు తీసుకోవాలి

కులకచర్ల, ఫిబ్రవరి 7 : ముజాహిద్ పూర్ గ్రామాభివృద్ధికి అధికారులు చర్యలు తీసుకోవాలని మాజీ సర్పంచ్ లక్ష్మీఆనంద్ అన్నారు. బుధవారం కులకచర్ల మండల పరిధిలోని ముజాహిద్‌పూర్‌లో ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఎంపీవో కరీమ్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దాలన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోశ్‌కుమార్‌ను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ చంద్రభూపాల్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీఎస్ ఆంజనేయులు, చంద్రయ్య, భాస్కర్, నర్సింగ్, మోయిన్ అజ్మత్, అమర్, కారోబార్ యాదయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319433-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి, తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962